# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

మంగళవారం 3 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 3, 2023

NIZAMABAD

పేజీలు PAGES : 12


## సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం



వేంపల్లిలో మంత్రికి గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

- మాయమాటలు చెప్పే ప్రతిపక్షాలను నమ్మొద్దు
- పసుపు బోర్డు ప్రకటన ఎన్నికల్లో లబ్ధి కోసమే
- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- ఏర్గట్ల, కమ్మర్‌పల్లి,ముప్కాల్ మండలాల్లో రూ.50 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం

మధ్య పేజీల్లో

**సీఎం కేసీఆర్‌తోనే** అభివృద్ధి సాధ్యమని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఏర్గట్ల, కమ్మర్‌పల్లి, ముప్కాల్ మండలాల్లో రూ.50 కోట్ల అభివృద్ధి పనులను మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి మోసం చేయాలని ప్రతిపక్ష పార్టీలు చూస్తున్నాయని, ప్రజలు జాగ్రత్తగా గమనించాలన్నారు. మోదీ పసుపు బోర్డు ప్రకటన ఎన్నికల లబ్ధి కోసమేనని స్పష్టం చేశారు. స్పైసెస్ బోర్డు ఏర్పాటు చేసి రైతులను మోసం చేశారని.. ఎన్నికల సమయం కావడంతో ఇప్పుడొచ్చి పసుపు బోర్డు ఏర్పాటు అంటూ మాయమాటలు చెబుతున్నారన్నారు.

–కమ్మర్‌పల్లి/మెండోరా/ముప్కాల్, అక్టోబర్ 2



ఎన్నికల ఖర్చు నిమిత్తం తాను దాచుకున్న డబ్బులను మంత్రి వేములకు విరాళంగా ఇస్తున్న కృతిక

మెండోరాలో ఏకగ్రీవ తీర్మానాన్ని అందజేస్తున్న గౌడ సంఘం సభ్యులు



# జనమే బలం..

### బీఆర్‌ఎస్ అభ్యర్థులకు పెరుగుతున్న మద్దతు



ఎమ్మెల్యే బాజిరెడ్డికి తీర్మాన కాపీని అందజేస్తున్న శాలివాహన కుమ్మరి సంఘం సభ్యులు

- గ్రామగ్రామాన ఏకగ్రీవ తీర్మానాల వెల్లువ
- భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టీకరణ
- తాజాగా స్పీకర్ పోచారం, మంత్రి వేముల, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి, జీవన్‌రెడ్డికి మద్దతుగా తీర్మానాలు
- నోటిఫికేషన్‌కు ముందే గ్రామాల్లో ఎన్నికల సందడి

-వివరాలు 3 లో..

**ఉమ్మడి జిల్లాలో** బీఆర్‌ఎస్‌కు రోజురోజు మద్దతు పెరుగుతున్నది. సబ్బండ వర్గాలు అభివృద్ధికి పట్టం కడుతున్నాయి. బీఆర్‌ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు జోరందుకున్నాయి. గ్రామా లను అభివృద్ధి పథంలో నడుపుతున్న బీఆర్‌ఎస్‌కు జనం నీరాజనాలు పలుకుతున్నారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని తొమ్మిదేండ్లలోనే చేసి చూపిన గులాబీ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలి పించుకుంటామని స్పష్టం చేస్తున్నారు. గ్రామాల్లో తీర్మానాలు జోరందుకోవడంతో నోటిఫికేషన్ విడు దలకు ముందే ఎన్నికల సందడి నెలకొన్నది.

–నమస్తే తెలంగాణ యంత్రాంగం



స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతు తెలుపుతున్న వర్ని ఆర్యవైశ్య సంఘం సభ్యులు

## చెప్పిందే చేస్తాం.. చేసేదే చెప్తాం..



గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న స్పీకర్ పోచారం

- వర్నిలో రూ.33 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి

-మధ్యపేజీల్లో..

## మహాత్ముడికి ఘననివాళి

ఉమ్మడి జిల్లాలో ఘనంగా గాంధీ జయంతి



-లోపలి పేజీల్లో..

## కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మొద్దు

- తెలంగాణ జాతిపిత సీఎం కేసీఆర్
- మోదీ మాటలను నమ్మే పరిస్థితుల్లో జిల్లా ప్రజలు లేరు
- కోట్లతో నిర్మించిన రోడ్లను కాపాడుకునే బాధ్యత ప్రజలదే
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

వివరాలు 8లో



ఎల్లారెడ్డిపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్